AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

Cir.No.29/2022/SP/TS Date: 22-09-2022

# రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు-2022

(తేది: 16-10-2022 మరియు 30-10-2022)

ఆత్మీయ జిల్లా/ కార్య నిర్వాహక అధ్యక్షులకు,

ప్రేమపూర్వక సాయిరాం.

భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి అనుగ్రహ ఆశీస్సులతో శ్రీ సత్యసాయి సేవాసంస్థలు తెలంగాణ ద్వారా అక్టోబర్ నెలలో "రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు-2022" నిర్వహించుటకు నిర్ణయించనైనది. దీనిలో భాగంగా అక్టోబర్ 16, 2022 నాడు 8, 9 మరియు 10వ తరగతి విద్యార్థులకు "మానవసేవయే మాధవసేవ" (Service to man is service to God) మరియు అక్టోబర్ 30, 2022 నాడు ఇంటర్ మరియు డిగ్రీ విద్యార్థులకు "21వ శతాబ్దంలో మానవతా విలువల పాత్ర" (Role of Human values in 21'st centuary) అను అంశములపై వ్యాసరచన పోటీలు నిర్వయించబడును.

- పరీక్షా కేంద్రము: ఆ యా పాఠశాలలు / కళాశాలలు.
- వ్యాస రచన సమయం: ఉ.గం.10.00ల నుండి గం.10.45ల వరకు
- విద్యార్థి తెలుగు లేదా ఆంగ్లమాధ్యమములో వ్రాయవచ్చు.
- ఒకసారి వ్రాసిన పత్రము పాఠశాల / కళాశాల నుండి రాష్ట్రస్థాయి వరకు మూల్యాంకనము చేయబడును (అభ్యర్థి ఒకసారి మాత్రమే వ్యాసము వ్రాసెదరు)
- పాల్గొన్న ప్రతి అభ్యర్థికీ ప్రశంసా పత్రము ఇవ్వబడును.
- సమితి స్థాయిలో మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఇవ్వబడును.
- జిల్లా స్థాయిలో మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఇవ్వబడును.
- రాష్ట్ర స్థాయిలో మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఇవ్వబడును.
- రాష్ట్ర స్థాయిలో ప్రథమ విజేతకు బంగారు పతకము ఇవ్వబడును.

పూర్తి వివరములు దీనితో జతపరచినప్పటికి, ఇంకా ఏమైనా వివరములు విద్యార్థులకు కావలసి వచ్చిన యెడల మీ దగ్గరలోని శ్రీ సత్యసాయి సేవా సమితి వారిని సంప్రదించగలరు.

గమనిక: జిల్లా/కార్య నిర్వాహక అధ్యక్షులు, మిగతా వివరములకు శ్రీ KVLN సీతారామ శర్మ గారు సెల్: 9849054102 (STATE INCHARGE) గారిని సంప్రదించగలరు.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్

# శ్రీ సత్యసాయి సేవా సంస్థలు
## తెలంగాణ





**ప్రవేశం ఉచితం**

# రాష్ట్ర స్థాయి
# వ్యాస రచన పోటీలు
# 2022

(తెలుగు / ఆంగ్ల మాధ్యమములలో)

**అక్టోబర్ 16 2022**

**పాఠశాల స్థాయి:**
(8-10వ తరగతి విద్యార్థులు)
అంశం: **మానవ సేవయే మాధవ సేవ**

**అక్టోబర్ 30 2022**

**కళాశాల స్థాయి:**
(ఇంటర్ & డిగ్రీ విద్యార్థులు)
అంశం: **21వ శతాబ్దంలో మానవతా విలువల పాత్ర**

- పరీక్షా కేంద్రం: మీ పాఠశాల/ కళాశాల నందు
- వ్యాస రచన సమయం: ఉ॥ 10:00 గం॥ల నుండి 10:45 ని॥ల వరకు
- ఒకసారి వ్రాసిన పత్రము పాఠశాల/కళాశాల నుండి రాష్ట్ర స్థాయి వరకు మూల్యాంకనము చేయబడును (అభ్యర్థి ఒకసారి మాత్రమే వ్యాసము వ్రాసెదరు)
- పాల్గొన్న ప్రతీ అభ్యర్థికీ ప్రశంసా పత్రము ఇవ్వబడును.
- సమితి స్థాయిలో మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఇవ్వబడును.
- జిల్లా స్థాయిలో మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఇవ్వబడును.
- రాష్ట్ర స్థాయిలో మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఇవ్వబడును.
- రాష్ట్ర స్థాయిలో ప్రథమ విజేతకు **బంగారు పతకము** ఇవ్వబడును.

విజ్ఞానము, వివేకము, విచక్షణ, విజ్ఞత, సహనము,
సమచిత్తము నేర్పునదే విద్య. విద్య యొక్క గమ్యము సత్శీలము.

**– భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారు**

మరిన్న వివరాలకు మీ దగ్గరలోని శ్రీ సత్యసాయి సేవా సమితి వారిని సంప్రదించండి.

# Sri Sathya Sai Seva Organisations
## Telangana



**Free Entry**

# State Level Essay Writing Competitions 2022

(English / Telugu Language)



**OCTOBER 16 2022**

**SCHOOL LEVEL:**
(8-10th Standard Students)
*Topic:*
Service to MAN is Service to GOD

**OCTOBER 30 2022**

**COLLEGE LEVEL:**
(Inter & Degree Students)
*Topic:*
Role of Human Values in 21st Century

- Time : 10 AM to 10:45 AM | Venue: School/ College premises
- A participation certificate will be given to every participant
- First three winners at Samithi Level will be given prizes
- First Three Winners at District Level will be given prizes
- Firt Three Winners at State Level will be given prizes
- Gold Medal will be awarded for the First Pirze Winer at the State Level.
- Candidate will write Essay only once and the same is evaluated till State Level

"The end of wisdom is freedom. The end of culture is perfection. The end of knowledge is love. The end of education is character."

- Sri Sathya Sai

*Please contact your nearest Sri Sathya Sai Seva Samithi for further details*

# శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, తెలంగాణ

వ్యాసరచన పోటీల నిర్వహణలో అనుసరించాల్సిన విధానాలు

## రాష్ట్ర స్థాయి :

1. 2022వ సంవత్సరంలో నిర్వహించబోయే వ్యాసరచన పోటీల గురించి రాష్ట్ర అధ్యక్షుడి నుండి జిల్లా అధ్యక్షులకు మరియు సమితి కన్వీనర్లకు అందించే మార్గదర్శకాలు.
2. పోటీకి సంబంధించిన అంశాలను ఆంగ్ల / తెలుగు భాషలో జిల్లా అధ్యక్షులకు / సమితి కన్వీనర్లకు పంపాలి.

## జిల్లా మరియు సమితి స్థాయి :

3. పోటీల నిర్వహణకు జిల్లా మరియు సమితి బృందాలను ఏర్పాటు చేయాలి.
4. వేదికలను ఎంపిక చేసి ఖరారు చేయాలి.
5. నిర్వహణా బృందాలు పోటీకి కనీసం 10 రోజుల ముందు విద్యాసంస్థల అధికారులను సంప్రదించి, కార్యాచరణను వివరించి, సమాచారాన్ని విద్యార్థులకు తెలియపరచమని, నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించమని వారిని అభ్యర్థించాలి.
6. నిర్వహణా బృందాలు మరోసారి ఆయా విద్యాసంస్థలను సందర్శించి, ప్రతీ పోటీలో పాల్గొనేవారి సంఖ్య గురించి గుర్తుచేసి వివరాలు తీసుకోవాలి. అలాగే, శ్రీ సత్యసాయి సేవా సంస్థల కన్వీనర్ గారికి పాల్గొనేవారి వివరాలతో లేఖను ఇవ్వమని వారిని అభ్యర్తించాలి.
7. వ్యాస రచనలో, మొదటి పేజీలో విద్యార్థి యొక్క అన్ని వివరాలు ఉంటాయి. మొదటి పేజీ యొక్క తగినంత కాపీలు, అదనపు షీట్లు మరియు ట్యాగులను సిద్ధంగా ఉంచుకోవాలి. ఇన్విజిలేషన్ కూడా ఏర్పాటు చేయాలి.
8. పాల్గొనే వారందరికీ తాగునీరు అందించాలి.
9. మోడరేటర్ వందన సమర్పణతో కార్యక్రమం ముగుస్తుంది.
10. రాష్ట్రస్థాయి బహుమతి ప్రదానం ముగిసే వరకు సమితి కన్వీనర్లు రిజిస్ట్రేషన్ ఫారములను ఉంచాలి.
11. మూల్యాంకనం తరువాత ఒక వారము రోజుల లోగా, వ్యాస రచన యొక్క మొదటి మూడు సమాధాన పత్రాలను సమితి కన్వీనర్ జిల్లా అధ్యక్షునికి పంపాలి.
12. జవాబు పత్రాలపై మూల్యాంకనం చేసేవారు ఎలాంటి దిద్దుబాట్లు, మార్కింగ్, వ్యాఖ్యలు మొదలైనవి చేయకూడదు.
13. అన్ని సమితిల నుండి ఉత్తమమైన మూడు వ్యాసాలను స్వీకరించిన తర్వాత, జిల్లా అధ్యక్షుల బృందం తదుపరి మూల్యాంకనం మరియు జిల్లా స్థాయిలో విజేతలను ప్రకటించడం కోసం తగిన ఏర్పాట్లు చేస్తుంది.
14. జిల్లా అధ్యక్షుల ద్వారా జిల్లాస్థాయి విజేతల వివరాలను వారి సమాధాన పత్రాలతో పాటు హైదరాబాదులోని సమన్వయకర్తకు పంపబడతాయి.
15. హైదరాబాదులో జరుగబోయే ఫైనల్ అవార్డు ఫంక్షనుకు విజేతలు హాజరు కావడానికి తగిన సహాయము చేయాలి.

# శ్రీ సత్యసాయి సేవా సంస్థలు – తెలంగాణ

## వ్యాసరచన పోటీలు – 2022

**నిర్వాహకులకు గమనిక :**

1. సమితి కన్వీనర్లు రిజిస్ట్రేషన్ షీట్లను అందుబాటులో ఉంచుకోవాలి.
2. పోటీ ముగిసిన వెంటనే జిల్లా మరియు రాష్ట్ర కార్యాలయాలకు పాల్గొన్న విద్యా సంస్థలు మరియు పాల్గొనేవారి సంఖ్యా వివరాలు తెలియపరచాలి.
3. సమాధాన పత్రాలను సమితిలు అందించాలి.
4. ఇన్విజిలేటర్లు జవాబు పత్రం మొదటి పేజీలో సంతకం చేయాలి.
5. పాఠశాలస్థాయి వ్యాసరచనపోటీ మూల్యాంకన సమితిస్థాయిలో తప్పనిసరిగా అక్టోబర్ 22వ తేదీ లోపు పూర్తిచేసి మొదటి మూడు పత్రాలను జిల్లా అధ్యక్షులకు పంపాలి.
   - జిల్లాస్థాయి మూల్యాంకన అక్టోబర్ 28వ తేదీ లోపు పూర్తిచేసి మొదటి మూడు పత్రాలను రాష్ట్రస్థాయికి పంపించాలి.
   - రాష్ట్రస్థాయి మూల్యాంకనం నవంబర్ 8వ తేదీ లోపు పూర్తిచేసి రాష్ట్రస్థాయి మొదటి ముగ్గురు విజేతలను ప్రకటించాలి.
6. కళాశాలస్థాయి వ్యాసరచన పోటీ మూల్యాంకన సమితి స్థాయిలో తప్పనిసరిగా నవంబర్ 7వ తేదీ లోపు పూర్తిచేసి మొదటి మూడు పత్రాలను జిల్లా అధ్యక్షులకు పంపాలి.
   - జిల్లాస్థాయి మూల్యాంకన నవంబర్ 11వ తేదీ లోపు పూర్తిచేసి మొదటి మూడు పత్రాలను రాష్ట్రస్థాయికి పంపించాలి.
   - రాష్ట్రస్థాయి మూల్యాంకన నవంబర్ 17వ తేదీ లోపు పూర్తిచేసి రాష్ట్రస్థాయి మొదటి ముగ్గురు విజేతలను ప్రకటించాలి.

రాష్ట్రస్థాయిలో అవార్డు ఫంక్షన్ పూర్తయ్యే వరకు అన్ని సమితులు సమాధాన పత్రాలు మరియు పాల్గొనేవారి వివరాలను సురక్షితంగా ఉంచాలి. తదుపరి మూల్యాంకనం కోసం మొదటి మూడు జవాబు పత్రాలను తప్పనిసరిగా జిల్లా స్థాయికి పంపాలి. జవాబు పత్రాలపై మార్కులు పోస్ట్ చేయకూడదు. పేరు మరియు మార్కులతో కూడిన ప్రత్యేక షీటును జవాబు పత్రాలతోపాటు పంపాలి.